క్లుప్తంగా

చింతలపూడి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన అశోక్ శ్రీనివాస్

కామవరపుకోట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో కళ్లచెరువు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో చింతలపూడి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సీఎం వైఎస్ జగన్ సూచించినట్లు అశోక్ శ్రీనివాస్ తెలిపారు.

సర్టిఫికెట్ల అందజేత

జంగారెడ్డిగూడెం: స్థానిక ఛత్రపతి శివాజీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ×జానపద కళా రూపం కోలాటం≀ అనే సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కళాశాల తెలుగు శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.ప్రసాద్‌బాబు మాట్లాడారు. ఫిబ్రవరి 21న ప్రారంభమైన ఈ కోర్సులో 41 మంది విద్యార్థులు శిక్షణ పొందారని చెప్పారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందజేశారు. ఐక్యూసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.మధు, అధ్యాపకులు సీహెచ్ బద్రినారాయణ, అనిల్, జి.వెంకటలాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

జంగారెడ్డిగూడెం: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ కె.స్లీవజోజి ప్రారంభించారు. వేసవి దృష్ట్యా కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతిరోజు చలివేంద్రానికి మంచినీటిని అందించేందుకు లయన్స్‌క్లబ్ ముందుకు వచ్చినట్లు తెలిపారు. కాగా తొలిరోజు చలివేంద్రం వద్ద మజ్జిగను పంపిణీ చేశారు. డీటీలు రమేష్, వరలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి దేవస్థానానికి మరో కొత్త వాహనం



కొత్త వాహనానికి పూజలు నిర్వహిస్తున్న ఆలయ ఈఓ త్రినాధరావు, ఈఈ భాస్కర్

ద్వారకాతిరుమల: శ్రీవారి దేవస్థానం మరో కొత్త వాహనాన్ని కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఆలయ ఇంజినీరింగ్ విభాగ అధికారులు, సిబ్బంది వినియోగిస్తున్న స్కార్పియో వెహికల్ తరచూ మరమ్మతులకు గురవుతోంది. దాంతో నూతనంగా సుమారు రూ.12 లక్షల వ్యయంతో మహీంద్ర బొలేరో జీపును కొనుగోలు చేశారు. స్వామివారి పాదుకా మండపం వద్ద ఈ వాహనానికి ఆలయ ఈఓ వేంద్ర త్రినాధరావు, ఈఈ భాస్కర్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ప్రారంభం



దేవతామూర్తులకు నిర్వహిస్తున్న క్షీరాభిషేకం

కొయ్యలగూడెం: శ్రీ చక్ర సహిత కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన, నూతన ఆలయ ప్రారంభోత్సవం పూజాది కార్యక్రమాలు బుధవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. కన్నాపురం రోడ్‌లో నూతనంగా పునః నిర్మించిన ఆలయం వద్ద బ్రహ్మశ్రీ మామిళ్ళపల్లి శివానంద చార్యులు పర్యవేక్షణలో ఉదయం నుంచి విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 7.30 గంటలకు కనకదుర్గమ్మ విగ్రహంతో పాటు వివిధ దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్య, ఆంజనేయ స్వామి వార్ల విగ్రహాలతో పాటుగా శ్రీ మల్లికార్జున స్వామి శివలింగానికి క్షీరాభిషేకం పాలకమండలి అధ్యక్షుడు మంతెన సోమరాజు ఆధ్వర్యంలో భక్తులు నిర్వహించారు. శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత మదన గోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హోమశాలలో అగ్ని మదన, అగ్ని ప్రతిష్ఠా మహోత్సవాలు నిర్వహించారు. అర్చకులు మామిళ్ళపల్లి సుబ్రహ్మణ్య శర్మ, అర్చకులు మామిళ్ళపల్లి సీతారాం తదితరులు పాల్గొన్నారు.



పింఛన్ల కోసం ద్వారకాతిరుమల సచివాలయం వద్ద పడిగాపులు



పోలవరం -2 సచివాలయం వద్ద ఇలా...



కామవరపుకోట కొత్తూరు సచివాలయ ఆవరణలో ఎదురుచూపులు



కొయ్యలగూడెం మండలం రామానుజపురం సచివాలయం వద్ద పరిస్థితి

ఏడి 'పింఛెన్'

- సచివాలయాల వద్ద పింఛన్ కోసం పడిగాపులు
- చంద్రబాబు కుట్రపై మండిపడుతున్న పింఛన్‌దారులు

ద్వారకాతిరుమల, పోలవరం రూరల్, కామవరపుకోట బుట్టాయగూడెం: ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ద్వారా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించారు. దీంతో ఎన్నికల కమిషన్ వలంటీర్లు పింఛన్ పంపిణీ చేయకూడదంటూ ఆదేశాలిచ్చింది. ఈ నేపథ్యంలో పింఛన్ల పంపిణీని సచివాలయాల్లో చేపట్టారు. దీంతో ప్రతినెలా మొదటి తారీఖున తెల్లవారుజామున ఠంచన్‌గా ఇంటి వద్ద పింఛన్ తీసుకునే లబ్ధిదారులు ఉదయాన్నే సచివాలయాల వద్దకు చేరుకుని, పింఛన్ సొమ్ము కోసం పడిగాపులు కాసారు. ఈ క్రమంలోనే ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి సచివాలయం వద్దకు ఉదయం 9 గంటలకు పింఛన్ కోసం వెళ్లిన లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము మధ్యాహ్నం 12 గంటలకు ఇస్తామని అక్కడి సిబ్బంది చెప్పడంతో, కొంత మంది తిట్టుకుంటూ అక్కడి నుంచి ఇంటికి వెళ్లిపోయారు. మరి కొందరు ఇంటికి వెళ్లి మళ్లీ రాలేమంటూ అక్కడే పడిగాపులు పడ్డారు. తమకీ దుస్థితి తీసుకొచ్చి, పాత రోజులు గుర్తుచేసిన చంద్రబాబుపై ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వలంటీర్లు ఉంటే తమకీ కష్టాలు ఉండేవి కావని వాపోయారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే తన పాలన ఎలా ఉంటుందో చూపించాడని, వచ్చే ఎన్నికల్లో ఆయనకు ఎట్టి పరిస్థితుల్లోను ఓటు వేయమని తేల్చిచెప్పారు. వలంటీర్లను అడ్డుకోవడం ద్వారా ఇంటింటికీ పింఛన్ల పంపిణీ జరగకుండా చేసిన చంద్రబాబు ఆ నెపాన్ని తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై నెట్టేందుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. వచ్చే ఎన్నికల్లో తామంతా బాబుకు తగిన బుద్ధి చెబుతామన్నారు.

పింఛను కోసం వెతలు

కొయ్యలగూడెం: వైఎస్సార్ పెన్షన్ సొమ్ముల కోసం బుధవారం మండల వ్యాప్తంగా ఉన్న సచివాలయాల వద్ద లబ్ధిదారులు పడిగాపులు పడ్డారు. ఈసీ ఆంక్షల నేపథ్యంలో వలంటీర్లు సేవలకు దూరం కావడంతో స్వయంగా గ్రామ సచివాలయాల వద్దకు లబ్ధిదారులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. వృద్ధులకు, వికలాంగులకు సెక్రటేరియట్ సిబ్బంది పెన్షన్ సొమ్ములు బటావ్డా చేయాల్సి ఉండగా సాయంత్రం నాలుగు గంటల వరకు కూడా ట్రెజరీ నుంచి సొమ్ములు రాకపోవడంతో సిబ్బంది సైతం చేతులెత్తేశారు. దీంతో మండుటెండలో లబ్ధిదారులు గడపాల్సిన దుస్థితి నెలకొంది. కొన్ని సచివాలయాల వద్ద టెంట్లు ఏర్పాటు చేసినప్పటికీ వడగాల్పుల వలన లబ్ధిదారులలో కొందరు సొమ్మసిల్లి పడిపోయారు. బయ్యనగూడెం, రామానుజపురంలలోని కొందరు వృద్ధులు సొమ్ము కోసం నేరుగా సచివాలయాల వద్దకు చేరుకొని పడిగాపులు పడ్డారు. నాలుగున్నర గంటల తరువాత సొమ్ములు అందడంతో సెక్రటేరియట్ సిబ్బంది బట్వాడా ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ సేవాదళ్ సభ్యులు అన్ని అన్ని సెక్రటరీయేట్‌ల వద్దకు వెళ్లి పింఛన్ లబ్ధిదారులకు సహాయపడాల్సిందిగా ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కోరారు.

50 శాతం పింఛన్ల పంపిణీ

చింతలపూడి: నియోజకవర్గంలో 37,789 మంది పింఛన్‌దారులకు పింఛన్లు అందించడానికి ఏర్పాట్లు చేశారు. చింతలపూడి మండలంలో 10,793 మందికి , జంగారెడ్డిగూడెం మండలంలో 10,162 మంది పింఛన్‌దారులకు, కామవరపుకోట మండలంలో 8,315 మందికి, లింగపాలెం మండలంలో 9,208 మంది పిం



అక్కంపేటలో కంభం విజయరాజు వద్ద పింఛన్ కోసం ఓ వృద్ధురాలి ఆవేదన



బుట్టాయగూడెంలో పడిగాపులు పడుతున్న పింఛనుదారులు

ఈ కష్టాలు మాకొద్దు..



చంద్రబాబు అడ్డుకోవడం వల్ల ప్రతినెలా మొదటి తారీఖున ఇంటికి వచ్చే పింఛన్ ఈనెల రాలేదు. పింఛన్ డబ్బులు ఇచ్చే వలంటీర్ కనబడలేదు. ఉదయాన్నే వితంతు పింఛన్ సొమ్ము కోసం ఎం.నాగులపల్లి సచివాలయం వద్దకు వచ్చాను. మధ్యాహ్నం 12 గంటలకు పింఛన్ ఇస్తామన్నారు. పింఛన్ కోసం ఇలా పడిగాపులు పడే కష్టాలు మాకొద్దు.

– గుండుగుంటి ఇనోవతి, ఎం.నాగులపల్లి, ద్వారకాతిరుమల మండలం

మళ్లీ జగనే సీఎం



వలంటీర్లను తొలగించి మాకు పింఛన్ అందకుండా కుట్రలు చేసినా మరోసారి సీఎం అయ్యేది జగనే. వృద్ధులు, దివ్యాంగులు, నడవలేని వారికి, మంచాన పడిన వారికి కష్టాలు తెచ్చిన చంద్రబాబు లాంటి దుర్మార్గుడికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాం. జగన్‌ను మళ్లీ గెలిపించుకుని మాకు ప్రతి నెలా పింఛన్‌తో పాటు, అన్ని పథకాలు ఇంటికొచ్చేలా చేసుకుంటాం.

– నార్ని ఆంజనేయులు, ఎం.నాగులపల్లి, ద్వారకాతిరుమల మండలం

మాపై ఇంత కక్ష ఎందుకు బాబూ?



మేము కష్టపడకుండా పింఛన్ తీసుకోవడం చంద్రబాబుకు ఇష్టం లేదు. అందుకే మాపై కక్షతో ఉన్నాడు. వలంటీర్లు పింఛన్‌లు ఇవ్వకుండా అడ్డుకున్నాడు. మాలాంటి ముసలోళ్లను కష్టపెడుతున్నాడు. జగన్ మంచి చేస్తే.. చంద్రబాబు చెడు చేస్తున్నాడు. ఇది మంచి పద్ధతి కాదు.

– వీర్నాల వెంకట తాతాచారి(ఆచారి), ఎం.నాగులపల్లి, ద్వారకాతిరుమల మండలం.

మమ్మల్ని ఇబ్బంది పెడితే నష్టపోతారు



ప్రతి నెలా మా వలంటీర్ ఇంటికి వచ్చి పింఛన్ సొమ్ము అందించేవాడు. కానీ ఇప్పుడు టీడీపీ వాళ్లు వృద్ధులమని చూడకుండా, మమ్ములను ఇబ్బంది పెట్టే చర్యలకు పూనుకుంటున్నారు. దీంతో గతంలో టీడీపీ పాలనలో పింఛన్ కోసం తిరిగినట్లుగానే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఇలా చేస్తే టీడీపీ వాళ్లు తీవ్రంగా నష్టపోతారు

– బూరుగు అంజమ్మ, కామవరపుకోట

గతంలో ఇలాగే ఇబ్బంది పడ్డాం



గత టీడీపీ పాలనలో పింఛను తీసుకోవాలంటే రోజులు తరబడి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి ఇబ్బందులు ఎదుర్కొనేవాళ్లం. కానీ సీఎం జగన్ పాలల్లో వలంటీర్లు ప్రతి నెలా మొదటి తారీకునే ఇంటికి వచ్చి పింఛను అందజేస్తున్నారు. మళ్లీ టీడీపీ నాయకుల దుష్ట చర్యల వలన పింఛను సొమ్ము అందుకోవడానికి తంటాలు పడుతున్నాము.

– కోయగూర వెంకటేశ్వరరావు, కామవరపుకోట

మా ఉసురు తగులుతుంది



వలంటీర్లు పింఛన్లు ఇంటివద్ద పంపిణీ చేయకుండా టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. వారు చేసిన దుర్మార్గపు చర్య వలన ఈనెల ఇంకా మాకు పింఛన్ సొమ్ము అందలేదు. నెలసరి మందులు, నిత్యవసర సరుకులు తెచ్చుకోవడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నాం. మా ఉసురు టీడీపీ వాళ్లకి తప్పకుండా తగులుతుంది.

– టోకూరి దుర్గారావు, కొత్తూరు, కామవరపుకోట

ఇబ్బందులు పడుతున్నాం



పింఛన్ల కోసం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కార్యాలయాల చుట్టూ తిరిగి పడిగాపులు పడేవాళ్లం. జగన్ వచ్చినప్పటినుంచి ఒకటో తేదీ రాగానే వలంటీర్ ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చేవారు. ఇప్పుడు ఎన్నికల పేరుతో టీడీపీ నాయకులు సచివాలయాల వద్దకు వెళ్లేలా చేయడంతో మేము ఇబ్బందులు పడుతున్నాం.

– రాఘవ రాజు వెంకాయమ్మ, పుట్లగట్లగూడెం గ్రామం

మాకు ఈ బాధ తప్పించాలి



వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛను ఇచ్చేవారు. ఎన్నికల కోడ్ ఉందని, ఈనెల నుంచి సచివాలయాల వద్ద పింఛన్ ఇస్తున్నారని చెప్పారు. దీంతో ఈరోజు పొద్దున్నుంచి సాయంత్రం 5 గంటల వరకూ తిండితిప్పలు మాని పింఛన్ కోసం పడిగాపులు పడ్డాం. మాకు ఈ బాధలు తప్పించి ఇంటివద్దే పింఛను ఇచ్చేటట్టు చేయాలి.

– మంచిమి నాగేశ్వరరావు, బుట్టాయగూడెం

ఇంటి వద్దే పింఛన్ ఇవ్వాలి



ప్రతి నెలా మొదటి తారీఖునే ఇంటి వద్దే పింఛన్ ఇచ్చేవారు. ఈనెల ఇప్పటివరకు ఇవ్వలేదు. ఎన్నికల కోడ్ ఉందని, సచివాలయం వద్ద పింఛన్ ఇస్తున్నారని చెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం 5 గంటలకు ఎదురు చూడాల్సి వచ్చింది. మాకు ఈ కష్టాలు వద్దు. ఎప్పటిలాగే పింఛను మాకు ఇంటికి ఇచ్చేలా చూడాలి.

– పి.సుబ్రహ్మణ్యం, బుట్టాయగూడెం

ఇది టీడీపీ కుట్రే



గత నాలుగేళ్లుగా వలంటీర్ వచ్చి తెల్లవారుజామునే ఇంటి వద్దే పింఛన్ ఇచ్చేది. ఎన్నికలను అడ్డుకుని టీడీపీ చేసిన కుట్రపూరిత చర్యల వల్ల వలంటీర్‌ల ద్వారా పింఛన్ ఇవ్వడం ఆపేశారు. పింఛన్ కోసం సచివాలయానికి రమ్మన్నారు. పొద్దున్నే సచివాలయం వద్దకు వచ్చి కూర్చున్నా. మధ్యాహ్నం ఇచ్చారు. ఇప్పుడు ఎండలో ఇంటికి వెళ్లాలి.

– కోటాబత్తుల వెంకటేష్, పోలవరం

టీడీపీ నేతల అక్కసు వల్లే...



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వలంటీర్‌ల ద్వారా ప్రతి నెలా 1వ తేదీనే పింఛన్ ఇంటికి వచ్చి అందించేవారు. ఎన్నికల పేరుతో వలంటీర్లను పింఛను ఇవ్వకుండా ఆపేశారు. దీంతో సచివాలయం వద్దకు కాళ్లు ఈడ్చుకుంటూ వచ్చా. వలంటీర్‌లపై టీడీపీ నాయకులు వెళ్లగక్కిన అక్కసే తమకు ఈ పరిస్థితి రావడానికి కారణం. ప్రజలకు మేలు చేసే వ్యవస్థలపై విషం చిమ్మడం టీడీపీ నాయకులకు తగదు.

– మల్లి ముసలమ్మ, పోలవరం

నిలబడలేక నీరసం వచ్చింది



పింఛను కోసం గ్రామ సచివాలయానికి వెళ్లమని చెప్పారు. పింఛను కోసం సాయంత్రం వరకు నిలబడి వేచి చూసేసరికి కళ్లు తిరిగి నీరసం వచ్చింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గత నాలుగేళ్లుగా ఎన్నడూ ఇలాంటి ఇబ్బంది పడలేదు. వలంటీర్‌ల ద్వారా మాకు ఇంటివద్దే పింఛను ఇప్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– తన్నేటి రాఘవ, బుట్టాయగూడెం

జనం మెచ్చేలా జగన్ పాలన

చింతలపూడి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.విజయరాజు



అక్కంపేటలో వర్జీనియా పొగాకు కార్మికులతో మాట్లాడుతున్న కంభం విజయరాజు

జంగారెడ్డిగూడెం రూరల్: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి, ప్రతి కుటుంబానికీ నవరత్నాల పథకాలను అందించి జనం మెచ్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేశారని చింతలపూడి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం పట్టెన్నపాలెం, అక్కంపేట గ్రామాల్లో బుధవారం విజయరాజు పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయనకు గ్రామ ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. వర్జీనియా పొగాకు రైతులను, పనిచేస్తున్న కార్మికులను కలిసి విజయరాజు మాట్లాడారు. అనంతరం పింఛన్‌దారులు విజయరాజుకు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ప్రతి నెలా 1వ తేదీ ఉదయాన్నే పెన్షన్లు అందేవని, ప్రతిపక్ష పార్టీలు చేసిన కుట్రలతో పెన్షన్‌లు అందక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలంటే పడని చంద్రబాబు అండ్‌కోకు ప్రతి ఒక్కరూ బుద్ధి చెప్పాలని విజయరాజు పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సర్పంచ్‌లు పారేపల్లి నాగేంద్ర, పసుపులేటి రత్నకుమారి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారధి, ఉప సర్పంచ్ వింజమూరి కిరణ్ కిషోర్, ఎంపీటీసీ రామిశెట్టి రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు మల్నీడి బాబి, ముప్పిడి శ్రీనివాసరావు, తానిగడప శ్రీరామకృష్ణ, పసుపులేటి నాగార్జునరావు, బల్లే రామకృష్ణ, బల్లే రాజారావు, చాటపర్తి పోసిబాబు, ఆకుల చల్లారావు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీదే గెలుపు

వైఎస్సార్ సీపీ పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి

కొయ్యలగూడెం: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపును ఆపడం ఎవరితరము కాదని, మరో 20 ఏళ్ల వరకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనే కొనసాగుతుందని, ఇందుకు దైవబలం, ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని పోలవరం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం యర్రంపేట, కుంతలగూడెం పంచాయతీలోని గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో రెండేళ్లపాటు కరోనా కష్టాలను ఎదుర్కొన్నామని, మిగిలిన మూడేళ్లలోనే రాష్ట్రాన్ని దక్షిణాది రాష్ట్రాలలో విద్య, వైద్య రంగాలలో అగ్రగామిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిలబెట్టారన్నారు. ఒకనాడు విద్యకు కేరళ రాష్ట్రాన్ని భారతదేశం స్ఫూర్తిదాయకంగా తీసుకునేదని, కానీ నేడు ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా తీసుకుందని చెప్పారు. ఇప్పటివరకు ప్రతి పక్షాలు అభ్యర్థులను వెతుకులాటలో నైతిక విలువలను పక్కనపెట్టి ప్రవర్తిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ల గురించి వాపోతున్న లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారి భరోసా కల్పించారు. పింఛన్లను అందజేసే బాధ్యతను తీసుకోవాల్సిందిగా పార్టీ శ్రేణులకు సూచించారు. ఎంపీపీ గంజిమాల రామారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ మట్ట వనజలక్ష్మి, ఎల్‌ఏసీఎస్ అధ్యక్షురాలు ఎగ్గిన వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, నాయకులు కంటమణి సుబ్బారాయుడు, గద్దె సురేష్, నారా రామకృష్ణ, బాలస్వామి, కదారి శ్రీను, బోలిపే సుధాకర్, వుస్సె బాబురావు, చింతలపూడి కిషోర్, చల్లారి బ్రహ్మయ్య, యెగ్గిన రామకృష్ణ, టిఎస్ స్నేహన్, శులం అగ్గిరాజు, ఆకుల లక్ష్మణరావు, సుబ్బారావు, కారం రమణయ్య, చవలం నాగేశ్వరరావు, సోలం అగ్గిరాజు, ఎంద్రపాటి శివ, రాఘవ రాజు సత్తులు, దండే యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



కొయ్యలగూడెం మండలం యర్రంపేటలో వృద్ధులతో మాట్లాడుతున్న తెల్లం రాజ్యలక్ష్మి

మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయం

ఎన్నికల ప్రచారంలో మంత్రి వనిత సోదరుడు

ద్వారకాతిరుమల: సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత సోదరుడు జొన్నకూటి విజయ్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన రామసింగవరం పంచాయతీ పరిధిలోని గొడుగుపేట, కొత్తగూడెం గ్రామాల్లో గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారన్నారు. చెప్పిన వాటితో పాటు చెప్పని పథకాలను కూడా అమలు చేసినట్టు చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అందిస్తున్న పథకాలు కొనసాగాలంటే మరోసారి రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి మళ్లీ మోసగించేందుకు టీడీపీ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారని, అలాంటి వారిని నమ్మవద్దని విజయ్‌కుమార్ సూచించారు. వచ్చే ఎన్నికల్లో గోపాలపురం ఎమ్మెల్యేగా వైఎస్సార్ సీపీ అభ్యర్థి వనితమ్మను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు, ఆకురాతి ధ్యానేశ్వరరావు, మానికల లవరాజు, పెద్దిరెడ్డి చిన్నారావు, పెన్మత్స కొండరాజు, పుల్లా శ్రీను, పుల్లా ఆంజనేయులు, మరీదు అబ్బులు, ముత్తింటి రామకృష్ణ, ఉప్పల గణేష్, ఉప్పల బలరాం, ఉప్పల మునేశ్వరరావు, బిరుదుగడ్డ చల్లారావు, వామిశెట్టి పరమేశ్వరరావు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, బొండాడ వెంకన్నబాబు, జేసీఎస్ కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, దాసరి ఏసురత్నం, పోల్కంపల్లి అనీల్, మల్లెపూడి నాగమణి, షేక్ భాషా, కనికెల్లి ఏసు, బిరుదుగడ్డ సుభాకరరావు, మురళీధర రెడ్డి, ముక్కవల్లి సత్యన్నారాయణ, నరెడ్ల బాలకృష్ణ తదితరులున్నారు.



గొడుగుపేటలో గడపగడపకు ప్రచారాన్ని నిర్వహిస్తున్న విజయ్‌కుమార్, తదితరులు

విశ్వసనీయతకు మారుపేరు జగన్

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు
- జంగారెడ్డిగూడెం పట్టణ వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం

జంగారెడ్డిగూడెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశ్వసనీయతకు మారుపేరు అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. బుధవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో జంగారెడ్డిగూడెం పట్టణ వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పట్టణ కమిటీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కంభం విజయరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. కార్యకర్తలకు తాను వెన్నంటి ఉంటానని, అందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలు రెండు సార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్‌కు గెలిపించాలని కోరారు. పోలవరం నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాధరావు మాట్లాడుతూ ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీకి కార్యకర్తలు వెన్నుముక లాంటివారని, కష్టపడిన ప్రతి కార్యకర్తను పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవీఆర్‌చౌదరి వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కాసర తులసి మాట్లాడుతూ ఓటు శాతం పెంచడం ద్వారా భారీ విజయానికి బాటలు వేసుకోవచ్చని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, మండల కమిటీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, మండవల్లి సోంబాబు, మేడవరపు విద్యాసాగర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వందనపు సాయిబాల పద్మ, ముప్పిడి శ్రీను, పీపీఎస్ చంద్రరావు, గూడపాటి రాధాకృష్ణ, షేక్ అక్బర్, షేక్ జిలాని, కంచర్ల రవి, ఏవీఆర్‌మూర్తి, కాసర బన్ని, తాతకుంట్ల రవి కుమార్, భావన రుషి, పాములపర్తి శ్రీను, చనమాల శ్రీనివాసరావు, గెద్దాడ శ్రీను, వందనపు వెంకటేశ్వరరావు, కౌన్సిలర్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు